బుధవారం
14- 05- 2025
విజయనగరం : ప్రచురణ
సంపుటి : 16 సంచిక : 108
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by :
Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari,Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com
స్థాపితం : 2008
RNI No. APTEL/2008/24928
Postal Registration No. : VZM/22/2020-2022
Period of Renewal. : 01-01-2023 to 31-12-2025

# ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

న్యూస్ పేపర్స్ యాజమాన్యానికి శుభవార్త



అతి తక్కువ ధరలకే
బ్లాక్ అండ్ వైట్,
మల్టీకలర్ దినపత్రికలు,
వార పత్రికలు,
పక్ష పత్రికలు మరియు
మాస పత్రికలు
ప్రింటింగ్ చేయబడును
ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం కలదు
ఇట్లు
ప్రజాస్వామ్యం తెలుగు
దినపత్రిక ప్రింటింగ్ యూనిట్
Cell : 93470 64455


## మరిన్ని ఎస్-400లు కావాలి..
### రష్యాకు భారత్ అధికారిక అభ్యర్థన



- ఎస్-400 సామర్థ్యం యుద్ధ క్షేత్రంలోనే రుజువైన నేపథ్యంలో ఈ వ్యవస్థలు
- మరిన్ని కావాలంటూ భారత్ రష్యాను అధికారికంగా కోరినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.
- ఎస్-400లు మోహరించిన ఆదమ్‌పూర్ వైమానిక స్థావరాన్ని కూడా సందర్శించారు.
- 400 కిలోమీటర్ల దూరంలోనే ధ్వంసం చేస్తుంది.

- రాష్ట్ర ఆదాయానికి సీఎం చంద్రబాబు వ్యూహం
- లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు స్పష్టీకరణ
- పన్ను ఎగవేతలకు టెక్నాలజీతో చెక్!
- ఎర్రచందనం విక్రయంపై ప్రత్యేక కమిటీ
- నూతన ఎక్సైజ్ విధానం సత్ఫలితాలనిస్తున్నా, మరింత మెరుగుపడాలన్నారు.
- పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం రవాణాను కఠినంగా నియంత్రించాలని, మద్యం సరఫరా నుంచి అమ్మకాల వరకు పూర్తి పారదర్శకత

## మన ఖజానా
# పెరగాలి
### అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం



వివరాలు 2లో..

అమరావతి : రాష్ట్ర ఆర్థిక వనరులను గణనీయంగా పెంచేందుకు పటిష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. నేడు సచివాలయంలో

## రాష్ట్రానికి వచ్చేందుకు
### 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి



- పరిశ్రమలకు రెడ్ కార్పెట్... ప్రతి సంస్థకు ఒక నోడల్ అధికారి
- నారా లోకేశ్ వినూత్న నిర్ణయం
- వచ్చే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు
- రాబోయే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

అమరావతి : రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చేందుకు ఏపీ ప్రభుత్వం నడుం బిగించింది. నూతన పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తున్న సంస్థలకు సత్వర అనుమతులు, పూర్తిస్థాయి సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి

## ఆపరేషన్ సిందూర్‌పై 70 దేశాలకు భారత్ బ్రీఫింగ్

- 70 దేశాల దౌత్యాధికారులకు రక్షణ నిఘా సంస్థ డీజీ వివరణ
- లక్ష్యాల ఎంపిక, భారత సైనిక సామర్థ్యం, తప్పుడు ప్రచార ఖండనపై స్పష్టత
- కేంద్ర మంత్రివర్గం, పార్లమెంటరీ కమిటీకి కూడా ఆపరేషన్ వివరాలు






## భారత సైనికులు కొట్టిన దెబ్బకు శత్రు స్థావరాలు
# మట్టిలో కలిసిపోయాయన్న మోదీ
### పాక్ సైన్యానికి నిద్రలేని పరిస్థితి సృష్టించామన్నారు.

- భారత్ మాతా కీ జై అనే నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని అన్నారు.
- ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మవిశ్వాసానికి కొత్త ప్రమాణాలను లిఖించిందన్న మోదీ,
- భారత్ ఇచ్చే సమాధానం ఎలా ఉంటుందో పాక్‌కు అర్థమైందని మోదీ వెల్లడించారు.
- ఉగ్రదాడి జరిగితే నచ్చిన సమయంలో నచ్చినట్లు భారత్ ప్రతీకార దాడి చేస్తుందని మోదీ స్పష్టం



ఢిల్లీ: భారత్ మాతా కీ జై అనేది కేవలం నినాదం కాదని, దేశం కోసం తమ ప్రాణాలను అంకితం చేస్తామని మన సైనికులు చేసే ప్రతిజ్ఞ అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. భారత్ మాతా కీ జై అనే నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని అన్నారు. భారత సైనికుల ధైర్య సాహసాల కారణంగా ఆపరేషన్ సిందూర్ విజయం ప్రతిధ్వనులు ప్రపంచవ్యాప్తంగా వినబడుతున్నాయని మోదీ చెప్పారు. భారత సైనికులు కొట్టిన దెబ్బకు శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయని మోదీ వ్యాఖ్యానించారు. భారత క్షిపణులు, డ్రోన్లు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించాయని, పాక్‌లో ఎక్కడ కూడా ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేకుండా చేశామని మోదీ అన్నారు. పాక్ సైన్యానికి నిద్రలేని పరిస్థితి సృష్టించామన్నారు.

## జిల్లాలో 2 రోజులు భారీ వర్షాలు..
# ఆ జిల్లాల్లో మండనున్న ఎండలు..







ఓవైపు వానలు దంచికొడుతుంటూ..
మరోవైపు ఎండలు బంబేలిస్తున్నాయి..
పిడుగులతో కూడిన భారీవర్షాలు, మరికొన్ని చోట్ల ఎండలు భారీ ప్రభావం చూపే అవకాశం ఉందని

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మండాల్సిన సమయంలో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది.. ఓవైపు వానలు దంచికొడుతుంటూ.. మరోవైపు ఎండలు బంబేలిస్తున్నాయి.. ఇక, రానున్న రెండు రోజుల్లోను.. భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొనన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ

## హరీష్ రావుకు
### మంత్రి ఉత్తమ్ కౌంటర్



- 43. 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు.
- ధాన్యం అమ్ముకోవడానికి రైతులు యుద్ధం చేస్తుంటే.. రేవంత్ మాత్రం అందాల పోటీల చుట్టూ తిరుగుతున్నారని

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లను వదిలేసి అందాల పోటీల చుట్టూ తిరుగుతున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటరిచ్చారు. ఈ మేరకు ధాన్యం కొనుగోళ్ల లెక్కలను విడుదల చేశారు ఉత్తమ్. ఈ ఏడాది రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసినట్లు ఉత్తమ్ పేర్కొన్నారు. 43. 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు.

## దేశంలో ఎక్కడా
# ఇలాంటి పథకం లేదు'

- భారతదేశంలో ఇలాంటి పథకం ఎక్కడా లేదు.
- 'పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతి, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు.
- తెలంగాణ రాష్ట్ర యువత నిరాశా నిస్పృహల్లో పది ఏండ్లు గడిపింది.
- మిగిలిన ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించాం.
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చాం.



వివరాలు 2లో..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం పథకం వరం లాంటిదన్నారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. ఈ మేరకు మాట్లాడారు. 'పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతి, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు. తెలంగాణ రాష్ట్ర యువత నిరాశా నిస్పృహల్లో పది ఏండ్లు గడిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చాం.

## పార్టీ మార్పుపై హరీష్ రావు
# సంచలన వ్యాఖ్యలు



- బీఆర్ఎస్ పార్టీలో ఎలాంటి పంచాయితీ లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు.
- పార్టీ మారుతానని.. జరుగుతోన్న చిల్లర ప్రచారాన్ని బంద్ చేయాలని సూచించారు.
- కేటీఆర్ నాయకత్వంపై అనేక సార్లు నా అభిప్రాయాన్ని చెప్పానని, మాపార్టీలో ఎలాంటి పంచాయితీ లేదని స్పష్టం చేశారు.

అమరావతి: పార్టీ మార్పుపై వచ్చే ఫేక్ ప్రచారాన్ని నమ్మొద్దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో

ప్రజాస్వామ్యం తెలుగు దినపత్రిక PRAJASWAMYAM TELUGU DAILY



## ఆపరేషన్ సిందూర్‌పై
# 70 దేశాలకు భారత్ బ్రీఫింగ్

ఢిల్లీ: పీఓకే, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన కీలక వివరాలను అంతర్జాతీయ సమాజానికి భారత్ తెలియజేసింది. ఈ ఆపరేషన్ గురించి రక్షణ నిఘా సంస్థ (డీఐఏ) డైరెక్టర్ జనరల్, లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా సుమారు 70 దేశాలకు చెందిన దౌత్యాధికారులకు సమగ్రంగా వివరించారు. ఢిల్లీలోని రక్షణ మంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఈ ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో, 'ఆపరేషన్ సిందూర్' కోసం లక్ష్యాలను ఏ విధంగా ఎంపిక చేశారో, ఈ ఆపరేషన్‌లో ప్రదర్శితమైన భారత సైనిక శక్తిసామర్థ్యాలను లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా దౌత్యవేత్తలకు వివరించారు. భారతదేశానికి వ్యతిరేకంగా కొన్ని శక్తులు చేసిన తప్పుడు ప్రచారాన్ని, దాని వల్ల ప్రాంతీయ స్థిరత్వంపై పడే ప్రభావాన్ని ఆయన స్పష్టంగా తెలియజేశారు. అటువంటి తప్పుడు సమాచారాన్ని భారత్ ఏ విధంగా సమర్థవంతంగా ఎదుర్కొందో కూడా ఆయన వివరించారు. మరోవైపు, 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో భవిష్యత్ భద్రతా వ్యూహాలు, సైనిక సన్నద్ధతపై చర్చించేందుకు బుధవారం కేంద్ర మంత్రివర్గం సమావేశం కానుంది. మరోవైపు, ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను విదేశాంగ వ్యవహారాల పార్లమెంటరీ స్థాయి సంఘ సభ్యులతో కూడా కేంద్ర ప్రభుత్వం పంచుకోనుంది. మే 19వ తేదీన పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ శశిథరూర్ అధ్యక్షతన జరగనున్న సమావేశంలో విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ 'ఆపరేషన్ సిందూర్' వివరాలను సభ్యులకు వెల్లడించనున్నారు.

# పార్టీ మార్పుపై హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు

వచ్చిన వార్తలపై డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేటీఆర్ నాయకత్వంపై అనేక సార్లు నా అభిప్రాయాన్ని చెప్పానని, మాపార్టీలో ఎలాంటి పంచాయితీ లేదని స్పష్టం చేశారు. తాను పార్టీ మారుతానని జరుగుతోన్న చిల్లర ప్రచారాన్ని బంద్ చేయాలని ఆయన సూచించారు. కేటీఆర్ కు బీఆర్ఎస్ నాయకత్వ భాధ్యలు అప్పగిస్తే స్వాగతిస్తానని, క్రమశిక్షణ గల కార్యకర్తగా కేసీఆర్ ఆదేశాలను తూచా తప్పక పాటిస్తానని క్లారిటీ ఇచ్చారు. ఈ నేపధ్యంలోనే రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం అమ్మకోవటానికి రైతులు కల్లాల్లో యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ధాన్యం రాశులను వదిలేసి.. రేవంత్ అందాల రాశుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శలు గుప్పించారు. అందాల పోటీల నిర్వహణపై సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా ఉంటున్నారని.. పాకిస్తాన్‌ను నమ్మి అప్పు ఇస్తున్నారు కానీ.. రేవంత్ రెడ్డిని నమ్మి అప్పు ఇవ్వడం లేదని సెటైర్లు వేశారు. రుణమాఫీ, రైతుబంధుపై సీఎం ఎందుకు రివ్యూ చేయటం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో రైతుల మరణాలు కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని, చనిపోయిన రైతులకు 25లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయనందుకు తెలంగాణ రైతులకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో, ఢిల్లీకి డబ్బులు పంపటంలో రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారని.. 48గంటల్లో కాదు కదా.. నెల రోజులకు కూడా రైతులకు డబ్బులు పడటం లేదని, ఐదు పైసలు కూడా బోనస్ కింద విడుదల చేయలేదని మండిపడ్డారు. పెట్టుబడి సాయం మెల్లగా.. ఏడాది పొడవునా ఇస్తామని భట్టి చెప్పటం సిగ్గుచేటి దూషించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నీ బోగస్ అని నిప్పులు చెరిగారు. పది కిలోల తరుగు తీస్తున్నారని.. సీతక్క నియోజకవర్గంలో జట్టి రాజు ఆత్మహత్యాయత్నం చేశాడన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతుల కష్టాలపై సీఎం రేవంత్ సమీక్ష చేయడని.. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో ఉండి.. వడదెబ్బతో రైతులు చనిపోతున్నారని ధ్వజమెత్తారు.

## భారత సైనికులు కొట్టిన దెబ్బకు శత్రు స్థావరాలు
# మట్టిలో కలిసిపోయాయన్న మోదీ

భారత వైమానిక స్థావరాలపై దాడులు చేసేందుకు పాక్ నిరంతరం ప్రయత్నించిందని ఐతే సరిహద్దుల ఆవలే మన త్రివిధదళాలు ఆ దాడులను తిప్పికొట్టాయని తెలిపారు. పంజాబ్‌లోని జలంధర్ జిల్లాలో ఉన్న ఆదంపుర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన ఆయన, సైనికులతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మవిశ్వాసానికి కొత్త ప్రమాణాలను లిఖించిందన్న మోదీ, కేవలం 25 నిమిషాల్లో సరిహద్దు ఆవల ఉగ్ర స్థావరాలను కచ్చితంగా గురిచూసి కొట్టామని తెలిపారు. మన క్షిపణి రక్షణ వ్యవస్థ ముందు పాక్ డ్రోన్లు, క్షిపణులు, విమానాలన్నీ తుడిచిపెట్టుకుపోయాయన్నారు. మన త్రివిధదళాలు చూపిన సామర్థ్యం ప్రపంచాన్ని నివ్వెరపరిచిందని తెలిపారు. మళ్లీ ఉగ్రదాడి జరిగితే భారత్ ఇచ్చే సమాధానం ఎలా ఉంటుందో పాక్‌కు అర్థమైందని మోదీ వెల్లడించారు. ఉగ్రదాడి జరిగితే నచ్చిన సమయంలో నచ్చినట్లు భారత్ ప్రతీకార దాడి చేస్తుందని మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదులు, ఉగ్రవాదానికి మద్దతిచ్చే వారిని వేర్వేరుగా చూడమని అన్నారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిలింగ్‌కు భారత్ ఎట్టిపరిస్థితుల్లనూ తలొగ్గదని అన్నారు. త్రివిధదళాలు ఎవరి బాధ్యత వారు అద్భుతంగా నిర్వహించారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో మానవశక్తి, యంత్రశక్తి మధ్య అద్భుతమైన సమన్వయంతో పని చేసినట్లు చెప్పారు. అంతకుముందు ఆదంపుర్ ఎయిర్‌బేస్‌లో మోహరించిన ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ ముందు నిలబడి సెల్యూట్ చేశారు ప్రధాని మోదీ. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న వాయుసేన సిబ్బందితో ముచ్చటించిన వారిని అభినందించారు. దాదాపు గంటన్నరకుపైగా వైమానిక కేంద్రంలో గడిపిన ప్రధాని మోదీ, ఆపరేషన్ సిందూర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత వైమానిక దళ సిబ్బందితో కలిసి పెద్దపెట్టున భారత్ మాతాకీ జై, జై జవాన్ నినాదాలు చేశారు.

# దేశంలో ఎక్కడా ఇలాంటి పథకం లేదు'

మిగిలిన ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించాం. నిరుద్యోగ యువత తలెత్తుకొనేలా రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చాం. భారతదేశంలో ఇలాంటి పథకం ఎక్కడా లేదు. జూన్ రెండవ తేదీ కల్లా యువజన వికాసం పథకం లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తాం. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నాయి. సిబిల్ స్కోర్ కు రాజీవ్ యువ వికాస్ పథకానికి ఎలాంటి సంబంధం లేదు' అని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## జిల్లాలో 2 రోజులు భారీ వర్షాలు..
# ఆ జిల్లాల్లో మండనున్న ఎండలు..

మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. కొన్నిచోట్ల పిడుగులతో కూడిన భారీవర్షాలు, మరికొన్ని చోట్ల ఎండలు భారీ ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు.. ఈ వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..

### అప్పుడు మాల్దీవులు, ఇప్పుడు టర్కీ.. ఇండియా దెబ్బకు విలవిల..

రేపు అనగా.. బుధవారం 14వ తేదీన రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, వైఎస్సార్ కడప, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.. ఇక, శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, విజయనగరం, కోనసీమ, పల్నాడు , గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉండగా.. ఈ సమయంలో గంటకు 50-60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని.. ఈ సమయంలో భారీ హెూర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.. ఇక, గురువారం రోజు అల్లూరి సీతారామరాజు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా.. పల్నాడు, ప్రకాశం, నంద్యాల, వైఎస్సార్, కర్నూలు, తిరుపతి జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని తెలిపింది.. మరోవైపు.. రేపు ఉష్ణోగ్రతలు 41-43 డిగ్రీల మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందని.. విజయనగరంలోని మూడు మండలాలు, పార్వతీపురంమన్యంలోని 8 మండలాలు, తూర్పుగోదావరిలోని ఒక మండలం.. మొత్తం 12 మండలాల్లో తీవ్రవడగాలులు వీచే అవకాశం ఉండగా.. మరో 35 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్..

# హరీష్ రావుకు మంత్రి ఉత్తమ్ కౌంటర్

ప్రతి విషయంలో తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హరీష్ కు ఉత్తమ్ హితవు పలికారు. ఒకసారి హరీష్ లెక్కలు చూసి మాట్లాడితే మంచిదని సూచించారు.

ధాన్యం రాశులు వదిలేసి.. అందాల రాశుల చుట్టూ..

సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు మరోసారి మండిపడ్డారు. ధాన్యం అమ్ముకోవడానికి రైతులు యుద్ధం చేస్తుంటే.. రేవంత్ మాత్రం అందాల పోటీల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ అందాల పోటీల్లో బిజీగా ఉన్నారంటూ సెటైర్లు వేశారు. సీఎం రేవంత్ ధాన్యం రాశులు వదిలేసి అందాల రాశుల చుట్లూ తిరుగుతున్నారని చమత్కరించారు. రైతు సమస్యలపై సమీక్ష చేయడానికి సీఎం రేవంత్‌కు టైమ్ లేదని, రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని హరీష్ రావు వ్యాఖ్యానించారు.

ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ వ్యాఖ్యలకు కౌంటర్

ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కౌంటరిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ లాగ కాదని, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ఇందిరమ్మ ఇండ్ల కోటా ఇస్తామన్నారు పొంగులేటి. ఇక ఏపీలో కలిసిన ప్రజల స్థానికతపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు.

# మ్యాంగో మ్యాజిక్

మామిడి పళ్లలో రారాజుగా బీహార్‌కు చెందిన 'మాల్డా' రకం పేరు తెచ్చుకుంది. ఈ పండు తోలు చాలా పలుచగా ఉంటుంది. తోలు తీయగానే పాలలా మామిడి గుజ్జు బయటికి వస్తుంది. అందుకే ఈ పళ్లను దుధియా (పాల) మామిడి అంటారు. మనదేశంలో లభించే ఖరీదైన మామిడి పళ్లలో 'కేసర్' ఒకటి. ఈ పండు తోలుతో పాటు గుజ్జు కూడా లేత కేసరి రంగును పోలి ఉంటుంది. అందుకే ఆ పేరు. అహ్మదాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఈ రకం ఎక్కువగా పండుతుంది. జునాఘడ్ నవాబులు తొలిసారిగా 1931లో ఈ రకం మామిడిని పండించారు. ఆ తరవాత 1934లో వీటికి 'కేసరి' అని నామకరణం చేశారు. మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలోని దేవ్‌గఢ్‌లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మామిడి పళ్లను పండిస్తున్నారు. అవే 'ఆల్ఫాన్సో' మామిడి. రంగు, రుచి, వాసనల్లో వీటి తరవాతే ఏవైనా. అందుకే వీటి ధర ఎక్కువ. సింధుదుర్గ్‌తో పాటు రాయ్‌గఢ్, రత్నగిరి జిల్లాల్లో కొంకణి తీరంలో ఈ మామిడి పళ్లను విస్తృతంగా పండిస్తారు.

## మరిన్ని ఎస్-400లు కావాలి..
# రష్యాకు భారత్ అధికారిక అభ్యర్థన

మొదటి పేజి తరువాయి



ఢిల్లీ: పాక్ దాడుల్ని దీటుగా తిప్పికొట్టిన ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ మిలిటరీ దళాల ప్రశంసలు పొందుతోంది. ఈ నేపథ్యంలో మరిన్ని ఎస్-400లు కావాలంటూ భారత్ రష్యాకు అధికారికంగా విజ్ఞప్తి చేసినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇందుకు రష్యా కూడా అంగీకరించే అవకాశం ఉందని సమాచారం. పాక్ ప్రయోగించిన డ్రోన్లు, మిసైల్స్ వంటి వాటిని ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ దీటుగా ఎదుర్కొన్న విషయం తెలిసిందే. మార్గమధ్యంలోనే పాక్ డ్రోన్స్, మిసైళ్లను ఇది ధ్వంసం చేసింది. అత్యంత కచ్చితత్వంతో, ప్రభావశీలతతో ఈ వ్యవస్థ పనిచేసిందని డిఫెన్స్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో మరిన్ని ఎస్-400లు కొనుగోలు చేసేందుకు భారత్ నిర్ణయించుకుంది. గగనతల రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. రష్యా రూపొందించిన ఎస్-400ను భారత్ సుదర్శన్ చక్ర పేరుతో మోహరించిన విషయం తెలిసిందే. మొత్తం ఐదింటిని కొనుగోలు చేసేందుకు 2018లో భారత్, రష్యా మధ్య ఒప్పందం కుదిరింది. పాక్, చైనా నుంచి ముప్పు పొంచి ఉన్న తరుణంలో భారత్ వీటి కొనుగోలుకు మొగ్గు చూపింది. 2021లో తొలి ఎస్-400ను పంజాబ్‌లో మోహరించారు. వచ్చే ఏడాది చివరి నాటికి భారత్‌కు ఈ ఐదు సమకూరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఎస్-400 ద్వారా నాలుగు రకాల మిసైళ్లను ప్రయోగించి శత్రదేశ డ్రోన్లు, యుద్ధ విమానాలు, క్రూయిజ్, బాలిస్టిక్ మిసైళ్లను ధ్వంసం చేయొచ్చు. ఇందులోని అత్యాధునిక ఫేజ్డ్ అరే రాడార్ ఒకేసారి 100 మిసైళ్ల ప్రయాణమార్గాన్ని గమనిస్తూ దాడులు చేయగలదు. శత్రదేశ మిసైళ్లు, యుద్ధ విమానాలు 600 కిలోమీటర్ల దూరంలో ఉండగానే ఇది గుర్తిస్తుంది. 400 కిలోమీటర్ల దూరంలోనే ధ్వంసం చేస్తుంది. వీటికి మొబైల్ లాంచర్లు కూడా అందుబాటులో ఉండటంతో యుద్ధ క్షేత్రంలో కావాల్సిన చోట రంగంలోకి దింపే అవకాశం కూడా ఉంది. ఎస్-400 ముప్పు ఉండటంతో పాక్ యుద్ధ విమానాలు అనేకం మార్గమధ్యంలోనే వెనక్కు మళ్లాల్సి వచ్చింది. తాజాగా ప్రధాని మోదీ.. ఎస్-400లు మోహరించిన ఆదమ్‌పూర్ వైమానిక స్థావరాన్ని కూడా సందర్శించారు. తద్వారా పాక్ వ్యాపిస్తున్న వందంతులకు చెక్ పెట్టారు.

# రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో రూ.91,839 కోట్ల పెట్టుబడితో, 1,41,407 ఉద్యోగాలను కల్పించేందుకు సుమారు 91 దిగ్గజ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. ఆ కంపెనీలకు అవసరమైన చేయూత అందించడంపై ఇవాళ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి లోకేశ్, రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్న ప్రతి పెద్ద కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని స్పష్టం చేశారు. దీనివల్ల అనుమతుల ప్రక్రియ వేగవంతమై, సంస్థలు త్వరితగతిన కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలవుతుందని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. విశాఖపట్నం నగరాన్ని అత్యాధునిక ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఐటీ కంపెనీలకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పౌరసేవలను మరింత సులభతరం చేసే దిశగా, 'మన మిత్ర' యాప్‌లో అందుబాటులో ఉన్న 317 సేవలను నెలాఖరు నాటికి 400కు పెంచాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ధ్రువపత్రాలకు బ్లాక్‌చెయిన్, క్యూఆర్ కోడ్ సాంకేతికత జోడించాలని, పన్నుల బకాయిల వివరాలను వాట్సాప్ ద్వారా తెలిపేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్టీజీఎస్‌లో డేటా పాయింట్లు, కేపీఐలను ఇంటిగ్రేట్ చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమాచారాన్ని రియల్ టైమ్‌లో పొందుపరచాలన్నారు. వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించే వ్యవస్థను పటిష్ఠం చేయాలని, విశాఖలో జూన్ 9, 10 తేదీల్లో జరిగే ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖల సమాచారాన్ని ఏకీకృతం చేసి, కృత్రిమ మేధ (ఏఐ) జోడించి ఒకే వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తేవాలని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను సరళతరం చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వానికి సంబంధించిన అన్ని జీవోలు, యాప్‌లను ఒకే వేదికపైకి తెచ్చి, ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ప్రత్యేక కార్యదర్శి బి.సుందర్, ఈడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం నియోజకవర్గానికి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త గా దొండా..



చోడవరం / రావికమతం ,ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 :: చోడవరం నియోజకవర్గానికి వైఎస్ఆర్సిపి సమన్వయకర్తగా బుచ్చయ్యపేట జడ్పిటిసి, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జడ్పిటిసి ల ఫోరం అధ్యక్షులు దొండా రాంబాబుకి చోడవరం నియోజకవర్గం బాధ్యతలు అప్పగిస్తే నియోజకవర్గ కార్యకర్తల్లో నూతన ఉత్సవం రావడంతో పాటు పార్టీ బలోపేతం అవుతుందని పలువురు కార్యకర్తలు, నాయకులు భావిస్తున్నారు. నియోజకవర్గంలో బుచ్చయ్యపేట, రావికమతం, రోలుగుంట, చోడవరం నాలుగు మండలాలకు సంబంధించిన అనేకమంది నాయకులు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటి వరకు చోడవరం నియోజకవర్గానికి ఇప్పటివరకు ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ని కాదని, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథను చోడవరం నియోజకవర్గం సమన్వయకర్తగా అధిష్టానం నియమించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇటీవల గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షునిగా ఎన్నిక కావడంతో చోడవరం నియోజకవర్గం బాధ్యతలు దొండ రాంబాబుకి అప్పగిస్తే నియోజకవర్గానికి మేలు జరుగుతుందని పలువురు భావిస్తున్నారు. కార్యకర్తకు నేనున్నానంటూ అండగా నిలవడంతో పాటు, ప్రతి కార్యక్రమాలకు ఎంత దూరమైన, ఎంత కష్టమైన, నష్టమైన హాజరయ్యి కార్యకర్తకు దన్నుగా ఉంటూ మంచి గుర్తింపు పొందిన వ్యక్తిగా రాంబాబు ఉన్నారని పలువురు భావిస్తున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో ఒక స్థానికుడిగా, అలాగే రైతు బాంధవుడు గా పేరొందిన మంచి పేరు ప్రఖ్యాతలు పొందిన రాంబాబు అయితేనే ఈ నియోజకవర్గానికి న్యాయం జరుగుతుందన్న అభిప్రాయం అనేకమంది నాయకులు, కార్యకర్తలు మనసులో ఉన్న మాట. రాంబాబు గతంలో రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం ఉపాధ్యక్షులుగా, చోడవరం సుగర్ ఫ్యాక్టరీ సీడీసీ చైర్మన్ గా, వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకుడిగా, ప్రస్తుతం బుచ్చయ్యపేట జడ్పిటిసిగా, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జడ్పిటిసిల ఫోరం అధ్యక్షునిగా పనిచేసి అపారమైన అనుభవాన్ని సంపాదించుకున్నారు. వైఎస్ఆర్సిపి అధికారం కోల్పోయిన తరువాత నియోజకవర్గాల పర్యటన గాని, నియోజకవర్గంలో మండలాల పర్యటన గాని, గ్రామాల పర్యటన గాని, కార్యకర్తలతో సమావేశం మాటా, మంత్రి కార్యక్రమం ఎక్కడ ఇంతవరకు జరగలేదు. దీంతో కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పూర్తి సంతృప్తితో ఉన్నారు. కార్యకర్తలకు ముఖం చాటేసిన నాయకులపై పూర్తి అసంతృప్తితో నేటికీ ప్రజలు ఉన్నారు. అయితే పార్టీ పైన, కార్యకర్తలకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు అభిమానం ఉన్నప్పటికీ నాయకులు పైన మాత్రం విశ్వాసం కోల్పోయారని తెలుస్తుంది. అధికారం కోల్పోగానే వారి యొక్క వ్యాపార, వ్యవహార కార్యకలాపాలలో మునిగిపోయారన్న అపవాదం కూడా మూట కట్టుకుంటున్నారు. కార్యకర్తకు అండగా ఉండాలన్న ఆలోచన ధోరణి లేకపోవడం చాలా దారుణమని బాధపడుతున్నారు. దీంతో నియోజకవర్గంలో కార్యకర్తలు కూడా ఎవరి ఇళ్లకు వారు పరిమితమై, ఎవరి వృత్తి పనులు వారు చేసుకుంటున్నారు. కనీసం ప్రతిపక్ష హెూదా కూడా చూపని నియోజకవర్గ నాయకత్వం, మనకేమీ న్యాయం చేస్తారన్న ఆందోళనతో పలువురు కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు. కనీసం కార్యకర్తకు ఏదైనా ఒక సమస్య తలెత్తినప్పుడు నియోజకవర్గస్థాయి నాయకులు వద్దకు వెళ్ళినప్పుడు కనీసం సంబంధిత అధికారులకు కనీసం ఫోన్ ద్వారా కూడా చెప్పే నాయకుడు కరువయ్యారని పలువురు భావిస్తున్నారు. అందువలన ఈ నియోజకవర్గానికి కొత్త రూపు, కొత్త ఊపు రావాలి అంటే ఒకే ఒక్కడు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జడ్పిటిసిల ఫోరం అధ్యక్షులు బుచ్చయ్యపేట జడ్పిటిసి దొండ రాంబాబు అక్కడే ఉన్నారని, ఆయనను ఈ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించాలని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, కోరుతున్నారు. ఆయనకు రాజకీయ అనుభవంతో పాటు, వాక్చాతుర్యం, పలువురిని ఆకర్షించుకునే తత్వం, పలువురి నాయకులతోనూ, అధికారులతోనూ సత్ సంబంధాలు ఉన్న కారణంగా కార్యకర్తకు న్యాయం జరగకపోయినా, అన్యాయం జరగకుండా కాపాడగలిగే శక్తి సామర్థ్యాలు ఆయనకే ఉన్నాయంటూ పలువురు భావిస్తున్నారు. కాబట్టి జిల్లా, రాష్ట్ర అధిష్టానం దొండ రాంబాబుకి చోడవరం నియోజకవర్గం బాధ్యతలు అప్పగిస్తే , మరల రేపు రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి జెండా రెపరెపలాడుతుందని పలు గ్రామాలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, ప్రజాప్రతినిధులు అందరూ అభిప్రాయపడుతున్నారు.

# ఇక నుంచి కేంద్రం చేతిలోకి..ఉపాధి హామీ పథకం



భీమిలి ,ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : నియోజకవర్గం పరిధిలోని ఆనందపురం మండలంలో వెల్లంకి బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ఈ రోజు ఉదయం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు పిల్లా విజయ బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు పాల్గొని జాతీయ ఉపాధి హామీ పథకం లో జరుగుతున్న అవకతవకలపై చర్చించుకున్నారు. వారు మాట్లాడుతూ మండలాల్లో అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు దోపిడీని నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కొత్తగా 'యుక్తధార'యాప్ ద్వారా కేంద్రం ప్రభుత్వ పథకాన్ని రాష్ట్రా ప్రభుత్వాల దోపిడీ అరికట్టే దిశగా చర్యలు తీసుకొని నిజమైన లబ్దిదారులకు నూటికి నూరుశాతం మంచి జరుగుతుంది ఇప్పటి వరకూ రాష్ట్రాల అజమాయిషీలో ఉన్న ఈ పథకం నిర్వహణ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో పనుల కల్పన, అంచనాల ప్రక్రియను కేంద్రమే పర్యవేక్షించనుంది ఇందులో భాగంగానే నూతన మొబైల్ యాప్ తీసుకొచ్చింది.. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు 100 రోజుల ఉపాధికి గ్యారెంటీ కల్పించాలని,ఉన్న ఊళ్లోనే పనులు కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉందని అన్నారు ఫీల్డ్,టెక్నికల్ అసిస్టెంట్ల ద్వారా పనులు కల్పించేలా ఏపీఓ,ఎంపీడీఓలకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించింది.దీనినే సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ అంటారు. దీనిని గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టం-2005 ప్రకారం గుర్తించిన పనులను గ్రామ పంచాయతీ,మండల,జిల్లా పరిషత్ తీర్మానాల అనంతరం మంజూరు చేయాలి కానీ ప్రక్రియ కు విరుద్ధంగా వేరుగా ఉంది...అందువల్ల నాయకులు అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు దోపిడీ మాములుగా లేదు అనీ ఇప్పటి వరకూ ఇదే ప్రక్రియ కొనసాగడంతో.ఇప్పుడు కేంద్రం ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన యాప్‌తో ఇవన్నీ కనుమరుగుకానున్నాయి.కేంద్ర తీసుకునే నిర్ణయం వలన నూటికి నూరుశాతం నిధుల దుర్వినియోగాన్ని అరికట్టవచ్చు అనే అభిప్రాయాలు గ్రామీణ ప్రజల్లో వినిపిస్తున్నాయి. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 'యుక్తధార' పేరిట సరికొత్త మొబైల్ యాప్ తీసుకొచ్చింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పనులను నిర్వహించేందుకు కూలీలు చేయాల్సిన పనులన్నీ కేంద్రమే గుర్తిస్తుంది. పనులు చేపట్టిన కూలీలకు కేంద్రమే నేరుగా బిల్లులు చెల్లిస్తుంది ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని అమలు చేస్తారని అన్నారు యుక్తధార యాప్ వలన రాష్ట్రాల హక్కులకు భంగం కలగదు అనీ నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయం.అనీ ప్రస్తుతం ఈ యాప్ ద్వారా కేంద్ర పర్యవేక్షణ మొదలైతే భవిష్యత్తులో ఈ పనులన్నీ చేసే వీలుంటుందని.. గ్రామ.పంచాయతీల ద్వారా నిధులను విడుదల చేస్తారు అని ఈ పథకంలో పని చేస్తున్న ఉద్యోగులు ఎవరి పర్యవేక్షణలో విధులు నిర్వర్తించాలి. అయితే, అవినీతి నిర్మూలనకే ఈ యాప్ తెచ్చామని కేంద్రం చెబుతోంది. కేంద్రం ఆ ధీనంలోకి తీసుకోవడం వలన పనుల కల్పన తగ్గే అవకాశం లేదు అర్హులైన ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించబడుతుంది.అని నాయకులు అధికారుల ఫీల్డ్ అసిస్టెంట్లు దోపిడీ మాములుగా లేదు అని కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల అర్హత గల నిజమైన లబ్దిదారులకు మంచి జరుగుతుంది అని ఉపాధి హామీ పథకం నిధుల దుర్వినియోగం నూటికి 70శాతం అరికట్టవచ్చు అని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మీసాల రాము నాయుడు మండల ప్రధాన కార్యదర్శిలు డి.పి.జే.వెంకట రత్నం,(డి.పి.రాజు) పోతిన జీవన్ సంతోష్, మాద బత్తుల బుజ్జి పిల్లా సూర్యనారాయణ బ%శీ%క సీత%శీ% నాయుడు మండల మండల ట్రెజరర్ గంగ్రేటి వెంకట రావు ఇల్లి పిల్లి వెంకట్ (వర్షం వెంకట్) దంతులూరి సుధాకర్ వర్మ, మహిళా మోర్చ అధ్యక్షురాలు సీపాన సరిత, మెడికల్ సెల్ అధ్యక్షులు కె.వి. వెంకట కృష్ణ రావు ( గోపి) తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక
PRAJASWAMYAM TELUGU DAILY



## 17న అనకాపల్లిలో సివిల్స్, ఏపీపీఎస్సీ గ్రూప్-1 పై సదస్సు

అనకాపల్లి ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 :నిరుద్యోగుల శిక్షణా కేంద్రం, ఉపాధి కల్పనకు దిక్సూచి ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయం 83వ వార్షికోత్సవం సందర్బంగా ఈ నెల 17వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటలకు వైజాగ్ ఐఏఎస్ అకాడమీ సహకారంతో శ్రీ గౌరీ గ్రంథాలయంలో యుపీఎస్సీ (సివిల్స్), ఏపీపీఎస్సీ గ్రూప్%-%1 పోటీ పరీక్షలకు అవగాహన సదస్సు జరగనున్నదని గ్రంథాలయ కార్యదర్శి కాంచ్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రధాన బోధకులుగా వైజాగ్ ఐఏఎస్ అకాడమీ డైరక్టర్ గౌతమ్ పోతల, బోధకులుగా యుపీఎస్సీ (సివిల్స్)%-%2025 విజేత డాక్టర్ రావాడ సాయి మోహిని మానస, మరికొంతమంది నిష్ణాతులు హాజరవుతారన్నారు. సివిల్స్, గ్రూపు%-%1 పరీక్షల ప్రాధాన్యత, అర్హత, పరీక్ష, సిలబస్, దేశ పాలనలో సమర్థత, ప్రజా సేవ, పాలసీల అమలు, దేశాభివృద్ధి, న్యాయం, సమర్ధవంతమైన పరిపాలన అంశాలపై సదస్సులో అవగాహన కల్పిస్తారన్నారు. సదస్సుకు హాజరు కాదలచిన ఔత్సాహిక విద్యార్థులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కాంచ్రేగుల వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. వివరాలకు 9247166511 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## శత్రు దాడి పై తీసుకోవలసిన జాగ్రత్తలు.

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎం. జాహ్నవి.



అనకాపల్లి, ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : శత్రు దాడి పరిస్థితి సంభవించినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలపై బుధవారం ఉదయం మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించనున్నట్లు ఇంచార్జి జిల్లా కలెక్టరు మరియు జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి తెలిపారు. భారతదేశంలో శత్రు దాడి పరిస్థితి సంభవించినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించు నిమిత్తం రెవిన్యూ డివిజినల్ అధికారి, అనకాపల్లి వారి ఆధ్వర్యం లో జిల్లా యంత్రాంగం అనకాపల్లి జిల్లాలో గల అత్యవసర సంసిద్ధత పై పట్టణ ప్రాంతాలలో అవగాహన కల్పించేందుకు గాను తేది. 14.05.2025 న బుధవారం ఉదయం 9.30 గంటలకు గ్రీన్ హిల్స్ గేటెడ్ కమ్యూనిటీ, బైపాస్ రోడ్, జయభేరి మారుతీ షోరూం ఎదురుగ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. సదరు బృందం శత్రు దాడి పరిస్థితి సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడునని తెలియజేసారు.

## కార్మికుల హక్కుల కోసం జరిగే సమ్మె ను జయప్రదం చేయండి:

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొరబాబు




అనకాపల్లి ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు పిలుపునిచ్చారు. కార్మిక హక్కులను కాలరాసే కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వానికి కార్మిక వర్గం బుద్ధి చెప్పడానికి ఈ సమ్మె కార్యక్రమములో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్ని జయప్రదం చేయాలని దొరబాబు పిలుపునిచ్చారు. మంగళవారం అనకాపల్లి సివిల్ సప్లై యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె జయప్రదం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో దొరబాబు, త్రినాథ్ మాట్లాడుతూ ప్రతినెల 10వ తారీఖు లోపు జీతాలు చెల్లించాలనీ, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలనీ డిమాండ్ చేసారు. అనేక సంవత్సరాలు గా పనిచే స్తున్న ఎందుకు నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించలేదని దొరబాబు ప్రశ్నించారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసారు. భవన, ఆటో, ముఠా కార్మికులకు సమగ్రమైన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి హామీ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకి 600 రూపాయలు చొప్పున చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె, త్రినాద్,ఏఐటీయూసీ వియ్యపు రాజు, పి. సింహాచలం, గోవిందరావు, నాగ శంకరరావు,తదితరులు పాల్గొన్నారు

## ప్రజలను మోసం చేస్తున్న ల్యాబ్ టెక్నిషనస్



అనకాపల్లి, ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : అనకాపల్లి జిల్లా వైద్య అధికారి డాక్టర్ .పి ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ వారు కార్పొరేట్ సంస్థలు పై అనదికారంగా రాయితీలు ప్యాకేజీలు అంటూ నాణ్యతలేని రిపోర్ట్స్ ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు అలాగే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ప్రజలను మభ్యపెట్టి ప్రజలు సొమ్మును దోచుకుంటున్నారు డాక్టర్ -, హెల్త్ ఇతర కార్పొరేట్ సంస్థలు ప్యాకేజీలు అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారు. అలానే పలు విషయాలపై వినతి పత్రాన్ని అందించడం జరిగింది. జిల్లా అధికారి స్పందించి ఈ విషయాలపై చర్యలు తీసుకుంటామని స్పందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.కుమారస్వామి స్వామి, సెక్రెటరీ కె . మణికంఠ వైస్ ప్రెసిడెంట్ పి . గణేష్ మరియు నర్సీపట్నం అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ త్రినాధరావు. సెక్రటరీ సి హెచ్ . కుమార్, ట్రెజరర్ శ్రీనివాసరావు మిగతా కార్యవర్గ సభ్యులుపాల్గొనడం జరిగింది.

## రీ సర్వే తో రైతులకు మేలు: కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్





ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : మన్యం జిల్లా..ప్రభుత్వం చేపడుతున్న రీ సర్వే తో భూ సమస్యలు తొలగి రైతులకు, భూ యజమానులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. రెండవ విడత రీ సర్వే కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాళ్ల బురిడీ గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియను మంగళ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సర్వే జరిపే ముందు రైతులకు నోటీసులు జారీ చేసి గ్రామంలో రైతుల భూములతోపాటు గ్రామ సరిహద్దులు, నీటి వనరుల భూములు, పోరంబోకు భూములను కొలతలువేసి ఖచ్చితమైన సరిహద్దులను ఏర్పాటు చేస్తారన్నారు. తద్వారా రైతులకు, భూ యజమానులకు శాశ్వత మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రైతుల సమక్షంలోనే భూమి కొలతలు కొలిచి మీ భూమికి హద్దులు నిర్ణయిస్తారని తెలిపారు. రైతులతో ముఖాముఖి నిర్వహించి రి సర్వే జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో తప్పులు దొర్లకుండా పక్కాగా నిర్వహించాలన్నారు. రైతులకు నోటీసులు జారీ చేస్తున్నది లేనిది రైతులకు అడిగి ఆరా తీశారు,ఇప్పటివరకు ఎంత మేర సర్వే నిర్వహించినట్లు తాసిల్దార్ వై.జయ లక్ష్మి ను ప్రశ్నించగా 1147 ఎకరాల గ్రౌండ్ ట్రూటింగ్ పూర్తి కాగా మిగతా 31 ఎకరాలు సర్వే నిర్వహించాల్సి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన భూ యజమానుల వారసులకు మార్పు చేసే విధంగా ఎఫ్ ఎం సి విచారణ పూర్తి చేసి మ్యూటేషన్ లను పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్యలు తలెత్తకూడదనేది రీ సర్వే ఉద్దేశమని, రైతులు పక్కా భూ రిజిస్ట్రేషన్లు చేసుకొనేలా ప్రోత్సహించాలని సూచించారు. రోడ్లుకు కేటాయించిన భూములలో హద్దులు నిర్ణయించి రక్షణ కల్పించాలన్నారు. చెరువులు, వాగులలోని ఆక్రమణలు ఉంటే తొలగించాలని సూచించారు. సర్వే ప్రక్రియ జరిగిన తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్వే, భూ రికార్డుల నిర్వహణ శాఖ సహాయ సంచాలకులు లక్ష్మణ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి.రవి తేజ, మండల సర్వేయర్ స్వామి, గ్రామ సర్వేయర్ నాయుడు, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## మే 20,న ఉపాధి కూలీలు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుల గని శెట్టి పిలుపు.




అనకాపల్లి, ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : పరవాడ.ఉపాధి హామి చట్టం పరి రక్షణకు బడ్జెట్లో నిధులు పెంచాలని ,పెండింగ్ బకాయిలు చెల్లించాలని కనీస వేతనం 600 రూ ,,, 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేస్తు ఉపాధి హామీ కూలిలు ఈనెల 20 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు మంగళవారం బొద్దపు వానిపాలెం గ్రామాల్లో పని ప్రదేశాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి గని శెట్టి మాట్లాడారు,ఊర్లో పనిలేక కడుపు చేత పట్టు కొని వలసలు పోయే వ్యవసాయ కూలిలకు గ్రామీణ ఉపాధిహామీ చట్టమే దిక్కు.ఉపాధి పనులు ఉండ బట్టే డిగ్రీ చదువుకున్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఈ పని చేసి బతుకుతున్నారని తెలిపారు. పరమాన్నం దొరకక పోయిన కనీసం ఆకలితో చావకుండా కల్లో, గంజోతాగి బతుకీడుస్తున్నారని తెలిపారు. ఇలాంటి చట్టాన్ని కూడా పాలకవర్గాలు సక్రమంగా అమలు చేయకుండా మెల్లమెల్లగా రద్దు చేయాలని చూస్తున్నాయని తెలిపారు,గతంలో ఉపాధి హామీ పనికి వెళ్ళే వారికి మంచినీళ్ళు, పనిముట్లు, నీడకోసం టెంట్, ఎండాకాలంలో మజ్జిగ, ఒవర్సీస్ ప్యాకెట్లు ఇచ్చేవారు. నేలగట్టిగా ఉంటుంది కాబట్టి సమ్మర్ అలవెన్స్, 5 కి.మీ దాటితే రాను, పోను ఛార్జీలు, ప్రతి వారం పేస్లిప్పు ఇచ్చేవారని ఇప్పుడు ఇవన్నీ తీసేశారని తెలిపారు అడిగితే ప్రతిదానికి పై నుండి నిధులు రావడం లేదని అధికారులు చెబుతున్నారని అన్నారు. ఉపాధి పనిలో కూలీలు ఎంత తవ్వితే అంత కూలి వస్తుంది. తప్ప రోజు కూలి కాదని తెలిపారు,ఆన్లైన్ మస్టర్లు, ఇన్ని బాధలు పెట్టి పొమ్మన కుండా పొగపెట్టి కూలీలను నానా ఇబ్బందుల పెడుతున్నారని తెలిపారు. ప్రతివారం వేతనాలు ఇవ్వాల్సి ఉండగ 5 వారాలు గడిచినా కూలి ఇవ్వడం లేదని తెలిపారు, ఎవరిని ప్రశ్నించినా ఢిల్లీ నుండి డబ్బులు రాలేదంటు న్నారని ఆవేదన వ్యక్తంచేశారు లక్షల కోట్లు పెద్దలకు ఇస్తున్న ప్రభుత్వాలు పేదలు పనిచేసే ఉపాధి పనికి మాత్రం నిధులు ఇవ్వపోగ.ప్రతి ఏటా నిధులు తగ్గించడం వల్ల జాబ్ కార్డులు తగ్గి పోతున్నాయని తెలిపారు. శ్రామికులు చేసే పని తగ్గించి కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు జేబులు నింపే పనులకు సిమెంట్ రోడ్లు, భవనాలకు డబ్బులు మళ్లించి కూలీలు కడుపులు కొడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు,కూలీలు పోరాడితేనే ఉపాధిహామీ చట్టం వచ్చిందని తెలిపారు కాబట్టి దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూలిలపై ఉందన్నారు. ఈ చట్టానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2 లక్షల కోట్లు కేటాయించాలని 200రోజులు పని ఇవ్వాలని, రోజుకూలి కనీసం రూ.600/- లు ఇవ్వాలని, సమ్మర్ అలవెన్స్, మంచినీళ్ళు, పనిముట్లు, టెంట్, పేస్లిప్పు, మేట్లకు రూ.5/-లు పారితోషికం ఇవ్వాలి. ప్రమాదంలో చనిపోయిన వారికి రూ.5 లక్షలు ఇవ్వాలి. క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ వేధింపులు అరికట్టాలి. ఈ డిమాండ్ల పై దేశవ్యాప్తంగా ఈ నెల 20న ఉపాధిపని బంద్ చేసి ప్రభుత్వాలకు మన నిరసన తెలియజేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల అవగాహనకు మాక్ డ్రిల్:

## జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక



ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : మన్యం జిల్లా.. అత్యవసర పరిస్థితుల్లో పౌరుల సురక్షిత, సంసిద్ధతకు మాక్ డ్రిల్ ను బుధవారం నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక తెలిపారు. మాక్ డ్రిల్ సన్నాహక చర్యలపై మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. బుధవారం ఉదయం 9 గంటలకు పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో భద్రతా మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మాక్ డ్రిల్ లో భాగంగా వైమానిక దాడులతో సహ ఇతర అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా ప్రతిస్పందించాలో తెలపడంతోపాటు స్వీయరక్షణపై ప్రజలు, విద్యార్థులకు అవగాహన పెంపొందించాలని ఆమె సూచించారు. ముఖ్యంగా యుద్ధ సమయాల్లో సంక్షోభం తలెత్తినపుడు ప్రజలకు ప్రాణనష్టం కలుగకుండా ప్రతీ కుటుంబం ప్రభుత్వం తెలిపిన సురక్షితమైన జాగ్రత్తలు పాటించడం ద్వారా సంక్షోభం నుండి సురక్షితంగా ఉండవచ్చని అన్నారు. మాక్ డ్రిల్ లో పోలీసుల, ఫైర్ సర్వీసెస్, జిల్లా అధికార యంత్రాంగంతో పాటు, ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. భద్రతా మాక్ డ్రిల్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఫైర్ సర్వీసెస్, రెవిన్యూ, పోలీసు, వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ కమీషనరు, ఎన్ సిసి కో-ఆర్డినేటర్, రైల్వే, ఎపిఇపిడిసిఎల్, ఆర్ టిసి, తదితర శాఖల అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు సంభవిస్తే సురక్షిత తాగు నీటి సరఫరా, ఆహార పదార్థాలు, ముడి సరుకు సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా, సురక్షిత ప్రాంతాలకు తరలింపు వంటి అంశాలపై సంబంధిత శాఖలు సవివరమైన సమగ్ర ప్రణాళికలు కలిగి ఉండాలని ఆమె ఆదేశించారు. మాక్ డ్రిల్ నిర్వహించే సమయంలో సైరన్ మోగించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మాక్ డ్రిల్ పట్ల ప్రజలకు ముందుగా తెలియజేసి భయభ్రాంతులకు లోనుకాకుండా చేయాలని ఆమె స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో జిల్లా ముఖ్య అగ్నిమాపక అధికారి కె శ్రీనుబాబు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యంగా అణుబాంబు వంటి దాడి సమయంలో పౌరులు తీసుకోవలసిన సురక్షిత చర్యలు పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అణుబాంబు విస్ఫోటన జరిగితే మూడు నుండి 5 కిలో మీటర్ల మేర తీవ్ర ప్రభావం ఉంటుందని చెప్పారు. అటువంటి సమయంలో దట్టమైన గోడలు గల ఇళ్లలో ఉండటం వలన రేడియేషన్ ఉండకుండా సురక్షితంగా ఉండుటకు అవకాశం ఉందని వివరించారు. భూగర్భ నీటిపారుదల వ్యవస్థలు (అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ) వంటి వాటిని సైతం ఉపయోగించుకుని సురక్షితంగా ఉండవచ్చని తెలిపారు. యుద్ధం వంటి సమయాల్లో రాత్రి పూట ఎక్కడా వెలుతురు లేకుండా చీకటి (బ్లాక్ ఔట్) చేయాలని, ఇన్వర్టర్ లు వినియోగించే వారు కూడా లైట్లు ఆపివేయాలని అన్నారు. ఆసుపత్రులు వంటి అత్యవసర వైద్య సేవలు గల సంస్థలు విద్యుత్ కాంతుల బయటకు రాకుండా తగిన కర్టెన్ లను వేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 15 నిమిషాల కంటే ఎక్కువ సమయం సైరన్ మోగితే పరిస్థితిలో తీవ్రత ఉందని గ్రహించాలని, అందుకు తగిన విధంగా సురక్షిత చర్యలు తీసుకోవడం, అధికార యంత్రాంగంతో సహకరించడం చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి ధర్మచంద్రా రెడ్డి, ఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ కోడా చలపతిరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా టి జగన్మోహన రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఐ రాజేశ్వరి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం శశి కుమార్, డి ఎస్ పి థామస్ రెడ్డి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అధిక సేంద్రియ కర్బనంతో అధిక దిగుబడులు : ఏ ఓ తిరుపతిరావు



పాచిపెంట ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : మన్యం జిల్లా..నేలలో అధిక సేంద్రియ కర్బనం ఉంటే ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండానే అధిక దిగుబడులు సాధించడం సాధ్యమని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. విశ్వనాధపురం మోసూరు గ్రామాలలో నిర్వహించిన ప్రతి పంటకు నవధాన్యాలు కార్యక్రమంలో పాల్గొంటూ భూములు నిస్సారం అవడం వలన ప్రతి సంవత్సరం రసాయన ఎరువులను పెంచుకుంటూ వేయాల్సిన అవసరం వస్తుందని ఇది ఇలాగే కొనసాగితే నేల మరియు పంట రెండు కూడా రసాయన ఎరువులకు స్పందించడం మానేస్తాయని కాబట్టి రైతులు పంటల అధిక దిగుబడుల కోసం పూర్తిగా రసాయన ఎరువుల మీదే ఆధారపడకుండా పంట వేయడానికి నెల రోజులు ముందుగా నవధాన్యాలు వేసుకుని కలియ దున్నుకుంటే భూమిలో సేంద్రియ కర్బన శాతం క్రమక్రమంగా పెరుగుతుందని ఇలా సేంద్రియ కర్బనాన్ని ఒక్క శాతం కంటే పైకి తీసుకు వచ్చినట్లయితే ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండానే అధిక దిగుబడులు సాధ్యమని తెలిపారు. నవధాన్యాలు వేయడం వలన భూమిలో జీవ వైవిధ్యం పెరుగుతుందని నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని ఎండకు వానకు మృత్తిక కొట్టుకొని పోకుండా ఉంటుందని రాబోయే రోజులలో క్రమంగా కలుపు ఉధృతి పూర్తిగా తగ్గిపోతుందని ఇన్ని ప్రయోజనాలు ఉన్న నవధాన్యాలను రైతులు తప్పకుండా సాగు చేసి కలియదున్నాలని కోరారు. అనంతరం గ్రామాలలో నవధాన్యాలు వేద్దాం భూసారం పెంచుదాం అనే నినాదంతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బాలకృష్ణ మరియు మోహన్ ప్రకృతి సేద్య ఎంటి యశోదమ్మ ఇతర ప్రకృతి సేద్య బృందం పాల్గొన్నారు.

## బాలల హక్కులు ంరక్షణ మరియు పి ఓ సి ఎస్ ఓ చట్టం గురించి అవగాహన




పాచిపెంట ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : మన్యం జిల్లా.. పనుకువలస సచివాలయ పరిధిలో గల కందిరీ వలస అంగన్వాడీ కేంద్రంలో వేసవి సెలవులలో కిషోరబాలికలకు వివిధ అంశాలు పైన అవగాహన సదస్సు నిర్వహించిన సిడిపిఓ అనంతలక్ష్మి . ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు బాలల హక్కులు - రక్షణ ,మరియు పి ఓ సి ఎస్ ఓ చట్టం గురించి అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సూపర్వైజర్లు, మహిళా పోలీసు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు అని తెలిపారు.

## పాచిపెంట, కోటికి పెంట గ్రామాల్లో ఘనంగా నిర్వహించిన నూకలమ్మ పండగ



పాచిపెంట ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : మన్యం జిల్లా.. ఈరోజు పాచిపెంట మండలంలో పాచిపెంట, కోటికి పెంట గ్రామాల్లో అంగరంగ వైభవంగా అమ్మవారి పండగ నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ యొక్క పండుగ సందర్భంగా ఇటువంటి అవాంఛనీయ సంఘటన జరుపుకున్న ముందు జాగ్రత్త చర్యలుగా పోలీసు యంత్రాంగము అప్రమత్తంగా ఉండడంతో పాటు ఎటువంటి నీరు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారిని నిన్న మంత్రి సంధ్యారాణి గారు దర్శించుకున్నారని కమిటీ సభ్యులు తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ అసిరి తల్లి అమ్మవారి గ్రామ దేవత పండుగ ఆహ్వానం లో సిరి సహస్ర (సిరమ్మ)





శ్రీకాకుళం జిల్లా, ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : లావేరు మండలం, ఇజ్జుపేట గ్రామంలో మంగళవారం నాడు శ్రీ శ్రీ శ్రీ అసిరి తల్లి అమ్మవారి గ్రామ దేవత పండుగ ఆహ్వానం సందర్భంగా విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్, వై.యస్.ఆర్.సీ.పీ. జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గారి కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ )శ్రీ అసిరి తల్లి అమ్మవారును దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు.ముందుగా గ్రామ కమిటీ పెద్దలు సిరమ్మకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రాలతో ఆలయ పూజారి సిరమ్మను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, చిన్న శ్రీనుసోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, సోల్జర్స్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## ప్రజాస్వామ్యంలో ప్రశ్నిస్తే చంపుతారా ?

నన్ను చంపడానికి పళ్ళ చేసిన కుట్ర ఇది

హెూటల్లో సీసీటీవీ ఫుటేజ్ బయట పెట్టాలి

ఏప్రిల్ 24న ఢిల్లీలో సిబిఐకు మరియు కేంద్ర హెూంమంత్రికి పల్లా శ్రీనివాస్ పై తెలుగు శక్తి ఫిర్యాదు

పోలీస్ కమిషనర్ కు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఫిర్యాదు



విశాఖపట్నం ,ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : ఒక బాధ్యత గల పౌరుడిగా ఏప్రిల్ 24న ఢిల్లీలో సిబిఐకు మరియు కేంద్ర హెూంమంత్రికి పల్లా శ్రీనివాస్ చేస్తున్న భూదందాలు కేంద్ర ప్రభుత్వం ఆస్తులు కబ్జాలపై ఒక నివేదిక తయారు చేసి సమర్పించడం అయినది, పల్లా శ్రీనివాస్ తనను హతమార్చడానికి ప్రయత్నం చేస్తున్నారని పోలీస్ కమిషనర్ కు మంగళవారం మధ్యాహ్నం తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఫిర్యాదు చేశారు. హెూటల్ సిసి ఫుటేజ్ పరిశీలిస్తే పూర్తి విషయాల బయటపడతాయని తెలియజేశారు. నిన్న గాజువాక పోలీస్ స్టేషన్లో నా స్టేట్మెంట్ రికార్డ్ చేసుకున్నారని కానీ, ఈ రోజు ఒక పత్రికలో నేను కంప్లైంట్ ఇవ్వలేదని గాజువాక సీఐ చెప్పడం జరిగిందని రామ్ పోలీస్ కమిషనర్ కు వివరించారు. అలాగే వీడియో కవరేజ్ చేస్తున్న ప్రైమ్ నైన్ ఛానల్ ప్రతినిధి జే.అర్జున్ రావుని పైన కూడా దాడి చేశారని ఆయనకి లెఫ్ట్ చెవ్వు పనిచేయట్లేదు అని డాక్టర్లు చెప్పడం జరిగింది అని తెలియజేశారు. పల్లా శ్రీనివాసరావు అతని అనుచరుల పైన క్రిమినల్ కేసు నమోదు చేసి నాకు న్యాయం చేయాలని రామ్ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ను కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నిస్తే చంపుతారా.. కక్షతోనే నా పైన పళ్ళ దాడి చేయించాడని రామ్ ఎప్పటికీ భయపడని న్యాయం కోసం ఎంత లెక్కనే పోరాటం చేస్తానని, ఈ సందర్భంగా తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలియజేశారు.

ప్రజాస్వామ్యం
PRAJASWAMYAM TELUGU DAILY
బుధవారం- 14 - మే - 2025

## వెయిట్ లిఫ్టర్ పల్లవికి సత్య విద్యాసంస్థల యాజమాన్యం మరియు ధీర ఫౌండేషన్ సంయుక్తముగా నగదు బహుకరణ




విజయనగరం ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో వెయిట్ లిఫ్టింగ్ లో బంగారు పతకం సాధించిన సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థిని ఎస్. పల్లవికి నగదు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్. రాజు, సత్య విద్యాసంస్థల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు. ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ ఈ రోజుల్లో ఆడ,మగ అన్న తారతమ్య బేధం లేకుండా ప్రతి ఒక్క పోటీలోని అమ్మాయిలే ముందంజలో వుంటున్నారు. వెయిట్ లిఫ్టింగ్ ఎంత కష్టమైనదో అందులో ఎంతో అనుభవం ఉన్న వీసీ రాజుగారు పల్లవి కనబరిచిన అద్భుతమైన ప్రదర్శన వలన భారత దేశానికి ఎంతో గౌరవం తీసుకొచ్చినదని తను సాధించిన ఈ విజయాలు వెయిట్ లిఫ్టింగ్ రంగంలో నే కాకుండా సత్య విద్యాసంస్థలకు కూడా ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. సత్య విద్యాసంస్థల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డా. బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థిని పల్లవి సాధించిన ఈ విజయాలు అన్నింటీ వెనుక తన కఠిన శ్రమ, పట్టుదలతో పాటు కోచ్ చల్లా రామురారి శిక్షణకు ప్రతిఫలం తను సాధించిన ఈ విజయాలు వెనుక ఉందని చెప్పారు. కామన్ వెల్త్ గేమ్ లో ఎంపిక అవ్వటానికి ఎంతో శక్తితో కూడుకొని ఉంటుందని అభిప్రాయంతో ధీర ఫౌండేషన్ మరియు సత్య విద్యా సంస్థలు సంయుక్తముగా మంచి పౌష్టికాహారం కొరకు ఆమెకి ప్రతి నెల 30,000/- రూపాయలు నగదును గత ఆరు నెలలుగా అందజేస్తున్నారు. ఈ సహాయం ను పల్లవి కామన్ వెల్త్ లో ఎంపిక అయ్యే వరకు ఇస్తారని ఆమె చెప్పారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇంకా గొప్ప విజయాలు సాధించాలని ఆమెకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల డైరెక్టర్ డా. మజ్జి శశిభూషణరావు, ప్రిన్సిపల్ డా. డి.వి. రామమూర్తి , వరల్డ్ అన్లీస్ట్ శ్రీ ఆర్. యూ. నరసింహం, విశాఖ సంస్కృతి పత్రిక ఎడిటర్ పబ్లిషర్ శ్రీ సిరెలా సన్యాసిరావు , వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాల కు ఇంటర్వ్యూలు
### - ఎంపీడీవో వెంకన్నబాబు



చోడవరం / రావికమతం,,ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : ఎస్సీ కార్పొరేషన్ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈనెల 13, 14 తేదీలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నామని ఎంపీడీవో వెంకన్న బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ 2025 - 2026 ఏడాదికి గాను ప్రభుత్వం నుంచి మంజూరైన 14 యూనిట్లకు గాను, మండలంలో 28 గ్రామపంచాయతీలలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు ఎస్బిఐ రావికమతం, ఏపీజీవీబీ రావికమతం, యుబిఐ రావికమతం, ఎస్బిఐ సీతయ్యపేట బ్రాంచ్ మేనేజర్లు హాజరవుతారన్నారు. ఇంటర్వ్యూలకు విధిగా మీ యొక్క ధ్రువీకరణ పత్రాలను తీసుకొని హాజరు కావలసిందిగా తెలియ జేశారు.

## శ్రీశ్రీశ్రీ ఎర్రిమాంబ అమ్మవారి పండగకు సీతం రాజు సుధాకర్ కు ఆహ్వాన పత్రిక



విశాఖపట్నం ,ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : శ్రీ శ్రీ శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి తేదీ 18-5-25 న జరుగు ( పండగ) మహోత్సవమునకు దేవాదాయ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈ ఓ) సురేష్ బాబా ఆహ్వాన పత్రికను 41 వ వార్డ్ తెలుగుదేశం ప్రెసిడెంట్ "ఐతి మధు బాబు ఆలయ ధర్మ కర్త గా చుక్కా శ్యామ్ సుందర్ రెడ్డి టీడీపీ వైస్ ప్రెసిడెంట్ ఐతి రవి బూత్ ప్రెసిడెంట్ సానబాణి ఫ్రాన్సిస్ (నాగా) వీరందరి సమక్షములో దక్షిణ నియోజక వర్గ తెలుగుదేశం ఇంచార్జి సీతం రాజు సుధాకర్ కి అందజేశారు. మరియు ఈ గురువారం జరగబోయే (జే ఎన్ ఆర్ యమ్) కాలనీ దరి శ్రీ ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి ఎర్నిమాంబ గుడి వరకు ప్రదక్షణ గా సుమారు 100 మంది మంచి నీళ్ల బిందె లతో అమ్మవారి కి జరుగు అభిషేకమునకు రావల్సిందిగా ఆహ్వానించారు.

## విశాఖ డైరీ సుఖీభవ నగదు అందజేత



చోడవరం, ,ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : మండలంలోని రాయపూరాజుపేట విశాఖడైరీ పాల సొసైటీ ద్వారా ఇటీవల మరణించిన భీశెట్టి అప్పారావు భార్య నూకాలమ్మ కు విశాఖ డైరీ సుఖీభవ నగదు 60 సంవత్సరాలు దాటిన వారికి సుఖీభవ ద్వారా 30 వేల రూపాయలు చెక్కును పాల సొసైటీ ప్రెసిడెంట్ బొడ్డేడ రాజబాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, బొడ్డేడ ప్రభాకర్, గ్రామ సర్పంచ్, సొసైటీ పిఎస్ ఆర్ కృష్ణ బోర్డు మెంబర్లు బొడ్డేడ రాజేశ్వరి చేతులు మీదగా అందజేశారు. అలాగే టిడిపి ప్రభుత్వంలో గత నెల 4 వేల రూపాయలు పెన్షన్ కూడా ఇవ్వడం జరిగింది.

## వివాహిత అదృశ్యం



భీమునిపట్నం ,ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : కృష్ణ కాలనీలో నివాసం ఉంటున్న పొడుగు వరలక్ష్మి తన కూతురు కనిపించలేదని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందని భీమిలి సీఐ బి. తిరుమలరావు తెలిపారు ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి భీమిలి కృష్ణ కాలనీలో నివాసం ఉంటున్న పొడుగు వరలక్ష్మి తన కుమార్తె బంగారు కవిత వయసు.(28) తొమ్మిది సంవత్సరాల క్రితం బంగారు పైడిరాజు తో వివాహం అయిందని ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారని కాగా కవిత ప్రవర్తన బాగో లేకపోవడంతో మా ఇంటి వద్ద ఉంటుందని అన్నారు అయితే ఈ నెల 10వ తేదీన రేషన్ తెచ్చుకోవాలని ఇంటి నుంచి బయలుదేరి వెళ్లిందని ఇంతవరకు ఇంటికి తిరిగి రాలేదని దాంతో వరలక్ష్మి భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు కవిత తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## పెదమేరంగి సచివాలయంఅకస్మాత్తుగా తనిఖీ.
### ఎంపీడీవో ధర్మారావు



జియ్యమ్మ వలస/ ,ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : పార్వతిపురం మన్యం జిల్లా మే 13 మండలంలోని పెదమేరంగి గ్రామ సచివాలయాన్ని స్థానిక ఎంపీడీవో మంగళవారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పథకాలు జాబితాలు ప్రదర్శన ప్రదర్శన. రికార్డులు సిబ్బంది హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ఉదయం 10 గంటలకు సాయంత్రం ఐదు గంటలకు బయోమెట్రిక్ తప్పనిసరిగా వేయాలని సూచించారు అలాగే ప్రతి ఒక్కఉద్యోగి సమయపాలన పాటించనా సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## బోయపాలెం వద్ద భారీ గంజాయి పట్టివేత




విశాఖపట్నం ,ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : జిల్లా ఆనందపురం మండలం లో బోయపాలెం వద్ద పోలీసులు భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో పాకెట్‌కు 5 కేజీల చొప్పున మొత్తం 40 గంజాయి పేకెట్లు బొలెరో వాహనంలో తరలిస్తున్నట్లు గుర్తించారు. తవుడు (ధాన్యం ఊక) ముసుగులో ఒడిస్సా రాష్ట్రం నుండి విశాఖకు గంజాయి రవాణా జరుగుతోందని పోలీసులు తెలిపారు.ఈ ఘటనలో కోరాపుట్‌కు చెందిన నలుగురు స్మగ్లర్లను అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించారు. ఈ వివరాలను పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో మీడియాతో మాట్లాడుతూ డీసీపీ అజిత్ వేజెండ్ల వెల్లడించారు.

# అనుకోని విపత్తు సంభవిస్తే..!

### ప్రభుత్వ శాఖల మాక్ డ్రిల్
### అప్రమత్తంగా ఉండాలి : జెసి సేతు మాధవన్

విజయనగరం,ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : అకస్మాత్తుగా ఏదైనా విపత్తు సంభవిస్తే...విపత్కర, సంక్షోభ పరిస్థితులు ఎదురైతే....యుద్ధం వల్ల బాంబులు పడి లేదా గ్యాస్ లీక్, షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటే....అలాంటి సమయంలో ప్రభుత్వం ఏవిధమైన సహాయ చర్యలు తీసుకుంటుందీ, వివిధ ప్రభుత్వ శాఖలు ఎటువంటి చర్యలు చేపడతాయి..ఆయా శాఖల సిబ్బంది ప్రాణాలకు తెగించి ప్రజలను ఏవిధంగా కాపాడతారు...అన్న అంశాలను కళ్లకు కట్టినట్టు చేసి చూపించారు. బాంబులు, ఇతర ప్రేలుడు పదార్థాలను నిర్వీర్యం చేసే విధానాన్ని కూడా వివరించారు..జిల్లా విపత్తుల యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో మంగళవారం సాయంత్రం మాక్ డ్రిల్ నిర్వహించారు. రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, వైద్యారోగ్య శాఖ, ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్డిఆర్‌ఎఫ్, ఆర్టిసి తదితర శాఖలు ఈ విన్యాసాల్లో భాగస్వాములు అయ్యాయి. పై అంతస్థులో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అక్కడికి అగ్నిమాపక సిబ్బంది చేరుకోవడం, క్షత గాత్రులను క్రిందకి దించడం, వారికి వైద్య సహాయాన్ని అందించడం, హుటాహుటిన ఆసుపత్రికి తరలించడం, అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ సిబ్బందికి ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది సహాయ పడటం, అప్పటికీ పరిస్థితి అదుపులోనికి రాని పక్షంలో ఎన్డిఆర్‌ఎఫ్ దళాలు జత కలవడం, ప్రజల ప్రాణాలను రక్షించి, సహాయ చర్యలు చేపట్టడం తదితర అంశాలను ప్రత్యక్షంగా చేసి చూపించారు. ప్రకృతి వైపరీత్యాలతోపాటు, మానవ ప్రేరేపిత ప్రమాదాలను సైతం ఎదుర్కొనే విధానాన్ని వివరించి, తమ సన్నద్ధతను తెలియజేశారు. అదేవిధంగా జనసమ్మర్ధం ఉండే ఆర్‌టిసి కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ లాంటి చోట్ల తీవ్రవాదులు బాంబులు లేదా ఇతర ప్రేలుడు పదార్థాలను పెడితే, వాటిని డాగ్ స్క్వాడ్ సహాయంతో కనుగొని నిర్వీర్యం చేసే విధానాన్ని సైతం ప్రత్యక్షంగా చూపించారు. ఈ విన్యాసాల్లో జిల్లా విపత్తుల యాజమాన్యసంస్థ జిల్లా మేనేజర్ ఎం.రాజేశ్వరి, ఆర్డిఓ డి.కీర్తి, జిల్లా



అగ్నిమాపక అధికారి బివిఎస్ రామ్ ప్రకాష్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.జీవనరాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మశ్రీరాణి,




జిజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, డిఎస్‌పి శ్రీనివాసరావు, ట్రాన్స్‌కో ఎస్ఈ లక్ష్మణరావు, మున్సిపల్ కమిషనర్ పి. నల్లనయ్య, జిల్లా ప్రజా రవాణా అధికారి సిహెచ్ అప్పలనారాయణ, డిపో మేనేజర్ జె.శ్రీనివాసరావు, ఎన్డిఆర్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్రావు గాడే, ఎస్‌డిఆర్‌ఎఫ్ ఆర్ఎస్ఐ రఘు, తాహసీల్దార్ కూర్మనాథ్, సెక్షన్ సూపరింటిండెంట్ రామకృష్ణ తదితరులు తమ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.

**అప్రమత్తంగా ఉండాలి : జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్**

ఏదైనా విపత్తు లేదా అనుకోని ప్రమాదం సంభవించే




సమయంలో నిర్వర్తించాల్సిన విధులపట్ల ప్రభుత్వ శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్



సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద వివిధ ప్రభుత్వ శాఖలు సంయుక్తంగా చేపట్టిన మాక్ డ్రిల్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, ఇటువంటి మాక్ డ్రిల్ కారణంగా సిబ్బంది సన్నద్ధతను తెలుసుకోవచ్చునని అన్నారు. ఇలాంటి సమయంలో ప్రజలు ఏవిధంగా ప్రవర్తించాలన్న అంశం కూడా తెలుస్తుందని చెప్పారు. ఏదైనా విపత్తు సంభవించిన సమయంలో, దానినుంచి బయటపడేందుకు, ప్రభావితులను రక్షించేందుకు ప్రభుత్వ సిబ్బంది చేస్తున్న చర్యలకు ప్రజలు సంపూర్ణంగా సహకారం అందించాలని, సహాయ చర్యల్లో భాగస్వాములు కావాలని సూచించారు.

# దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన సైనికుల కుటుంబాలకు అండగా నిలుద్దాం

### - హెూం మంత్రి అనిత

విజయనగరం,ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : కాశ్మీర్ రాష్ట్రం పహల్గాంలో టూరిస్టులపై తీవ్రవాదులు జరిపిన దాడిలో మరణించిన భారత పౌరులకు, అందుకు ప్రతిగా భారత, పాకిస్తాన్ దేశాల మధ్య జరిగిన సిందూర్ ఆపరేషనులో ప్రాణాలను కోల్పోయి, అమరులైన భారత సైనికుల ఆత్మకు శాంతి చేకూర్చాలనే లక్ష్యంతో విజయనగరం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన క్యాండిల్ ర్యాలీకి రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ముఖ్యఅతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ - భారతదేశం ఎంత సంయమనం పాటించినప్పటికీ పాకిస్తాన్ దేశం ఉద్రిక్తతలు రెచ్చగొట్టే విధంగా దుందుడుకు చర్యలు పాల్పడుతుందన్నారు. కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం వెళ్ళిన టూరిస్టులపై తీవ్రవాదులు 26మంది టూరిస్టులను, వారి మతాలను అడిగి, విచక్షణ రహితంగా కాల్పులు జరిపి, వారి కుటుంబ సభ్యుల ముందే హతమార్చడం హేయనీయమైన చర్యల అన్నారు. దీనికి ప్రతిగా భారత ప్రభుత్వం మహిళా అధికారుల నేతృత్వంలో సిందూర్ ఆపరేషన్ చేపట్టి, దేశ సరిహద్దుల్లోని తీవ్రవాదుల స్థావరాలపై దాడులు చేసిందన్నారు. అంతేతప్ప, పాకిస్తాన్ ప్రజలపైనగాని, వారి సైన్యం పైన గాని భారత సైన్యం ఎటువంటి దాడులకు పాల్పడలేదన్నారు. కానీ, పాకిస్తాన్ విచక్షణ మరిచి, భారత్ సైన్యంపై దాడులకు పాల్పడిందన్నారు. ఈ పోరాటంలో అమరులైన భారత సైనికుల కుటుంబాలకు మనమందరం అండగా నిలవాలన్నారు. మన రాష్ట్రం సత్యసాయి



జిల్లాకు చెందిన మురళి నాయక్ దేశ రక్షణకు పరితపించి, సైన్యంలో చేరి, సిందూర్ ఆపరేషనులో పాల్గొని వీరమరణం పొందారన్నారు. తాను మురళి నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్నానని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చానన్నారు. మురళి నాయక్ బంధువులు, స్నేహితులు





ద్వారా తనకు మురళి నాయక్ ఎప్పుడు తాను మరణించేటప్పుడు దేశ జెండా తన దేహంపై ఉండాలని అనేవారని, చివరకు మరణించే సమయంలో కూడా తన కజిన్కి 'అమ్మ జాగ్రత్త' అని మెసేజ్ చేసారన్న విషయం తెలిసి, తాను ఎంతో కలత చెందానన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో పాకిస్తాన్ జరిపిన దాడుల్లో మృతి చెందిన సైనిక కుటుంబాలకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనంతరం, పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమరులైన భారత సైనికలకు పుష్పాలు సమర్పించి, ఘనం గా నివాళులు అర్పించారు. జిల్లా పోలీసు కార్యాలయం నుండి కలెక్టరాఫీసు కూడలి వరకు విద్యార్థులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది క్యాండిల్ ర్యాలీ నిర్వహించి, అమరులైన భారత సైనికులకు మద్దతుగా నినాదాలు చేసారు. కలెక్టరాఫీసు కూడలి వద్ద అమరలైన భారత సైనికుల ఫోటోలు వద్ద క్యాండిల్స్ పెట్టి, నివాళులు అర్పించి, మానవహారంగా ఏర్పడి, నినాదాలు చేసారు.

# సింగిల్ అలరించే కామెడీ ఎంటర్ టైనర్

### కుటుంబ సమేతంగా చూడదగ్గ హాస్య వల్లిక చిత్రం
### విశాఖలో సందడి చేసిన సింగిల్ చిత్రం యూనిట్

విశాఖపట్నం : ,ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 : యంగ్ హీరో శ్రీ విష్ణు తాజాగా నటించిన సినిమా సింగిల్. కార్తీక్ రాజు దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ నుంచి వచ్చిన ఈ సినిమా ఈ నెల 9 న రిలీజ్ అయింది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మంగళవారం ఓ హెూటల్లో సందడి చేసింది. ఈ సందర్భంగా వారు మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా చిత్ర హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమని అదే విధంగా ఈ చిత్రంలో సన్నివేశాలు ప్రతి ఒక్కరికి నచ్చుతాయని అన్నారు. అదేవిధంగా ఈ చిత్రానికి దర్శకుడుగా కార్తీక్ రాజు, నిర్మాతలుగా విద్యా కొప్పినీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరి వహించారన్నారు. ఈ చిత్రం కథ సింపుల్ గా ఉన్నా..మంచి స్క్రీన్ ప్లే, అద్భుతమైన డైలాగ్స్ కుదరడంతో సింగిల్ మూవీ థియేటర్ లో నవ్వులు పూయించిందని అన్నారు.ఈ చిత్రంలోని కేతిక శర్మ, ఇవానా, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్,విటివి గణేష్, ప్రభాస్ శ్రీను, సత్య, కల్పలత తదితరులు వారికి ఇచ్చిన పాత్రలకు న్యాయం చేశారని అన్నారు.అనంతరం నటుడు వెన్నెల కిషోర్ మాట్లాడుతూ ఈ సినిమాలో ప్రధాన పాత్రలో కనిపించిన శ్రీవిష్ణు తన నటనతో సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. కామెడీ




సన్నివేశాల్లో శ్రీవిష్ణు చాలా బాగా నటించాడు.దర్శకుడు కార్తీక్ రాజు ఈ సినిమాలో చాలా క్యారెక్టర్స్ చాలా ప్లాట్ పాయింట్స్ పెట్టి మంచి ఫన్ రాబట్టరన్నారు.ముఖ్యంగా సెకండ్ హాఫ్ లో వచ్చే లవ్ సన్నివేశాల్లో మంచి కామెడీని పండించారన్నారు. హీరోయిన్స్ గా నటించిన కేతిక, ఇవానా నటన ఆకట్టుకుంది. ఇవానా తన గ్లామర్ తో పాటు తన నటనతోనూ మెప్పించింది. చివర్లో రాజేంద్ర ప్రసాద్ క్యారెక్టర్ బాగుంది.హీరోయిన్స్ కేతిక శర్మ మరియు ఇవానా మాట్లాడుతూ విశాఖ అంటే మాకు ఎంత అభిమానం ఉందని ఈ సినిమాలో తొలితుగా నటించిన మాకు ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. అదేవిధంగా ప్రధాన పాత్రలో నటించిన వెన్నెల కిషోర్ కూడా అద్భుతమైన నటనతో చాలా బాగా నటించారు. ప్రధానంగా శ్రీ విష్ణు,మేము ఇరువురం, వెన్నెల కిషోర్ మధ్య వచ్చిన సీన్స్ చాలా ఎంటర్ టైన్ గా ఉన్నాయి.ఇక ఎప్పటిలాగే కీలక పాత్రల్లో కనిపించిన విటివి గణేష్, ప్రభాస్ శ్రీను, సత్య తమ కామెడీ టైమింగ్ తో బాగా నవ్వించారు. ఈ పాత్రలను కూడా కథలో భాగం చేస్తూ దర్శకుడు బాగా రాసుకున్నాడు. ఇక మిగిలిన నటీనటులు కూడా తమ పాత్ర పరిధి మేరకు బాగా చేశారు.సింగిల్ అంటూ వచ్చిన ఈ కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ సరదాగా సాగుతూ ఆకట్టుకుంది. ఎక్కడా బోర్ కొట్టకుండా ఎంటర్ టైన్ గా సాగింది. ముఖ్యంగా సినిమాలోని ప్రధాన పాత్రలు, ఆ పాత్రల మధ్య డ్రామా, మరియు నటీనటుల నటన.. మొత్తమ్మీద దర్శకుడు కార్తీక్ రాజు ఈ సినిమాను ఎంటర్ టైన్ గా నడిపారన్నారు.సాంకేతిక విభాగం విషయానికి వస్తే.. కామెడీ సన్నివేశాలను దర్శకుడు కార్తీక్ రాజు బాగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఓకే. సినిమాటోగ్రఫీ కూడా సినిమాకు బాగా ప్లస్ అయింది. సినిమాలోని చాలా సన్నివేశాలను చాలా బ్యూటిఫుల్ గా చిత్రీకరించారు. ప్రవీణ్ ఎడిటింగ్ కూడా బాగుంది. నిర్మాతలు విద్యా కొప్పినీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. వారి నిర్మాణ విలువులు చాలా బాగున్నాయన్నారు.ఈ పత్రిక సమావేశంలో దర్శకుడు కార్తీక్ రాజు, చిత్ర యూనిట్ పాల్గొన్నారు.

# రావికమతం మండల కేంద్రమా...!! డంపింగ్ కి కేంద్రమా..!!

### -స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కి తర్కణం గా
### నడిబొడ్డున డంపింగ్ యార్డ్..
### హెచ్చరిక బోర్డు లు పెట్టేది వాళ్లే... చెత్త డంప్ చేసేది వాళ్లే...
### పంచాయితీ కార్యదర్శి ఉన్నట్టా..?? లేనట్టా..??
### పక్కనే ఉన్న ఎంపీడీఓ పన్నెత్తి మాటాడారరు.!!..
### కన్నెత్తి చూడరు..!!

చోడవరం / రావికమతం, ,ప్రజాస్వామ్యం న్యూస్ మే 13 :: రావికమతం మండల కేంద్రమా? డంపింగ్ కి కేంద్రమా? అని స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రం లో డంపింగ్ యార్డ్ లేకపోవడం తో పంచాయితీ సిబ్బంది తహసీల్దార్, ఎంపీడీఓ ఆఫీస్, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, పశు వుల ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాల కు కేంద్రమైన చోట, ప్రజలు రోజు వివిధ కార్యకలాపాల పై ప్రభుత్వ కార్యాలయాల కి వచ్చే కేంద్రమైన గొంప వెళ్లే దారి మెయిన్ రోడ్డు లో తులసి కల్యాణ మండంపం దగ్గర గ్రామంలో చెత్త అంతటకి ఈ చోటే కేంద్రం గా ఎంచుకుని చెత్తను ఇక్కడ డంపింగ్ చేస్తున్నారు. ఇన్ని ప్రభుత్వ కార్యాలయాలు, మండల స్థాయి ప్రభుత్వ అధికారులు ఉన్న జనవాసాలు మధ్య మండల కేంద్రం మెయిన్ రోడ్డు లో ప్రభుత్వ కార్యాలయాల మధ్య డంపింగ్ ఏమిటని గత పదేళ్లు పైగా అడిగే నాథుడే కనబడటం లేదంటే ఎంతో వింతగాను, ఆశ్చర్యం గా విడ్డురంగా కనిపిస్తుంది. పంచాయితీ లో చెత్తను తరలించేందుకు గ్రీన్ అంబాసిడర్, ట్రాక్టర్, డ్రైవర్, ఉన్నారు.



గతంలో చెత్తను తహసీల్దార్ కార్యాలయం పక్కన, ప్రభుత్వ పాఠశాల ప్రహరీ పక్కన తులసి కల్యాణ మండపం వద్ద గుట్టలు, గుట్టలు గా చెత్త ను వేసేవారు. దీనితో మండల కేంద్రం లో ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాల కు వచ్చే ప్రజలు, విద్యార్థులు దుర్గంధం తో తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇన్ని ఏళ్లలో ఇటీవల పంచాయితీ సిబ్బంది తహసీల్దార్ కార్యాలయం లో డంపింగ్ యార్డ్ స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నారు. గ్రామ పొలిమేరల్లో కొంత స్థలం లో చెత్తను తరలించారు. అక్కడ కూడా కొన్ని అభ్యంతరాలు రావడం తో చెత్తను ఎక్కడ వేయాలో తెలియక మళ్ళీ యధావిధిగా పాత స్థలం తహసీల్దార్ కార్యాలయం పక్కనే వేస్తున్నారు. దీనితో గ్రామం లో జుగుప్స కరమైన దుర్గంధం తో విపరీతంగా దోమలు ప్రభలుతుందడంతో చుట్టుపక్కల స్థానిక ప్రజలు, పక్కనే ఉన్న పాఠశాల విద్యార్థులు తరచూ అనారోగ్యాల బారిన పడుతున్నారు. పంచాయితీ కార్యదర్శి ఇక్కడ చెత్త వేయరాదని వేసిన వారికి వెయ్యి రూపాయలు జరిమానా విధించబడును అని పెట్టారు కానీ హెచ్చరిక బోర్డు లు పెట్టిన పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది మళ్ళీ అక్కడే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కి తర్కణం గా గ్రామం నడిబోడ్డున డంపింగ్ కేంద్రంగా చెత్త డంప్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్న పంచాయితీ కార్యదర్శి పంచాయితీ కార్యదర్శి, ఎంపీడీఓ పట్టించుకున్న పాపాన పోవడం లేదని స్థానికులు, ప్రజాసంఘాల నాయకులు మండిపడుతున్నారు. ఇంతకీ ఈ మండలంలో పంచాయితీ కార్యదర్శి, ఎంపీడీఓ ఉన్నారా లేదా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పక్కనే ఉన్న ఎంపీడీఓ ఈ డంపింగ్ సమస్య పై పన్నెత్తి మాట్లాడడం లేదని కన్నెత్తి చూడడం లేదని ప్రజలు తీవ్రంగా వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయితీ అధికారిణి, డిపిఆర్సి లు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, ప్రజా నాయకులు కోరుతున్నారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. PTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022